జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 20-9-2025
పేజీలు : 14




# "దళితుల అభ్యున్నతికి పాటుపడతా..

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

7 లో..



# దసరా ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలి

### ఎమ్మెల్యే ఎం ఎస్. రాజ్ ఠాకూర్

**గోదావరిఖని , సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** దసరా ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం దసరా ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బతుకమ్మ,దసరా పండుగలను ప్రజలు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకునేలా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాలు తగిన ఏర్పాట్లు చేసి సహకరించాలని కోరారు.సింగరేణి సౌజన్యంతో గత ఏడాది స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించామని...

4 లో..



పలు అభివృద్ధి కార్యక్రమాలకు

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్,**

**కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**మల్యాల, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** మల్యాల మండలంలోని వివిధ గ్రామాలలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పర్యటించి వివిధ కుల సంఘ భవనాలకు శంకుస్థాపన చేశారు. కొండగట్టులో అంగన్వాడి భవనం,నుకపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘము, మున్నూరు కాపు సంఘము, మాల సంఘము , అంబేద్కర్ సంఘ భవనాలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు.

8 లో..

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందులో కృషి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పన చర్యలు**

**అక్టోబర్ 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ ప్రారంభించాలి**

**విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్-19:** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అకాడమిక్ పరంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల తనిఖీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు...

మిగతా 5లో...

# సింగరేణి అధికారికి పదవీ విరమణ వీడుకోలు



**గోదావరిఖని , సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**
సింగరేణిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందనున్న అధికారికి, ఆర్జీ వన్ జీఎం,తోటి అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం స్థానిక జి ఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్ జీవన్ జిఎం లలిత్ కుమార్ హాజరై ఈ నెల చివరన పదవి విరమణ పొందుతున్న కార్పోరేట్ జిఎం డి.వి.సుబ్రహ్మణ్యంకు పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు. జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ డి.వి.సుబ్రహ్మణ్యం సింగరేణి లోనే కీలకమైన సిసిఓ (కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్)లో ఓ.ఎస్.డి గా ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని కంపెనీకి లాభాలు చేకుర్చారని, క్వాలిటీ పట్ల వారు తీసుకున్న జాగ్రత్తలను,క్వాలిటీ మెరుగుపరచడంలలో ప్రత్యేక శ్రద్ధ వహించారని గుర్తు చేశారు. సింగరేణి లోని గనులకు గ్రేడులను కేటాయించటంలో కీలక భాద్యతలు చేపట్టారని,సుబ్రహ్మణ్యం సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఎస్.ఓ.ఎం క్వాలిటి బి.బ్రహ్మజీరా,సుబాష్,కృష్ణ ప్రసాద్ ఇతర అధికారులు హరిసింగ్ సైంటిఫిక్ ఆఫీస్, ఎ.శ్రీధర్, సీనియర్ కెమిస్ట్, నర్సింహా రెడ్డి రసాయన శాస్త్రవేత్త, రాజేందర్ రసాయన శాస్త్రవేత్త, తిరుపతి,శ్రావణ్, రవి,రాజేష్,కృష్ణ మోహన్, ఇజ్జగిరి రాజు, బి.విమల,మల్లికార్జున్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జెట్ స్పీడ్‌గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**కోనరావుపేట:సెప్టెంబర్.19(ప్రజా జ్యోతి)**
జెట్ స్పీడ్ గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాన లు పూర్తవుతున్నాయని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు దశలవారీగా నిధులు విడుదల చేస్తున్నారని, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయని కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో లబ్ధిదారుని ఇంటికి కడప పెట్టే కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల ఇంటి నిర్మాణంలో వారికీ కావలసిన ఇసుక,ఇటుక,మట్టి,సిమెంట్, ఐరన్ వంటి ఇంటి నిర్మాణానికి అవసరం అయ్యే వాటి వినియోగం కోసం వారిని అడిగి తెలుసు కున్నారు. ఇంటి నిర్మాణంలో లబ్ధిదారులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని అన్నారు. కేసీఆర్ పాలనలో గ్రామాల్లోని పేదలకు ఒక్క ఇల్లు. కూడా ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విఫ్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణంలో దశల వారిగా లబ్ధిదారులకు నిధులు విడుదల చేశారని అన్నారు.

# చిన్నకల్వల శివారులోని ఉన్న భూములకు పట్టా మంజూరు చేయండి

## ఇన్చార్జి తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేత

**సుల్తానాబాద్, సెప్టెంబర్19(ప్రజా జ్యోతి ):**
గత 15 సంవత్సరాలుగా సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్న చిన్నకల్వల గ్రామ శివారులోని సర్వే నంబర్ 248 లో ప్రభుత్వ అసైన్డ్ భూమిని సాగు చేసుకుని జీవిస్తున్నామని, ఇప్పటివరకు మాకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి భూభారతిని ఏర్పాటు చేసి నిరుపేదలకు ఉన్నటువంటి భూ సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తారన్న నమ్మకం ఉందని చిన్నకల్వల గ్రామానికి చెందిన దళితులు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మా యొక్క భూములకు పట్టా మంజూరు చేసి మా యొక్క కుటుంబాలను



ఆదుకోవాలని వారు కోరారు

# దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గడ్డం సతీష్ కుమార్



**సుల్తానాబాద్, సెప్టెంబర్19(ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మండలంలోని రాముని పల్లి గ్రామానికి చెందిన గడ్డం సతీష్ కుమార్ ను దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియామకం చేసినట్లు దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చిలుక ప్రసాద్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన గడ్డం సతీష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియామకం చేసినందుకు గాను గడ్డం సతీష్ కుమార్ చిలుక ప్రసాద్కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితిని బలోపేతం చేయడమే కాకుండా, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమాజంలో రోజురోజుకు దళితులపై దాడులు, కుల వివక్షత, అంటరానితనం, చిన్న చూపు పెరిగిపోతుందని, దళితులు ఆత్మ గౌరవంతో బ్రతకాలంటే, ప్రభుత్వాలు వారిని ప్రోత్సహించాలని, ఆర్థికంగా వారి ఎదుగుదలకు తోడ్పాటు ఇవ్వాలని ఉపాధి అవకాశాలు కల్పించి ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని గడ్డం సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. కాగా గడ్డం సతీష్ కుమార్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సుడా చైర్మన్ నరేందర్ రెడ్డిని కలిసిన అంగారిక టౌన్ షిప్ అసోసియేషన్ ప్రతినిధులు

**అభివృద్ధి పరచుతాం అని భరోసా ఇచ్చిన సు సుడా చైర్మన్**

**గత ప్రభుత్వంలోనే కనీస వసతులు కల్పించాల్సింది ఉండే**

**ప్లాట్లు అమ్మగా వచ్చిన డబ్బులన్నీ గత ప్రభుత్వం వాడుకుంది**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి)**
తిమ్మాపూర్ మండలం రామకృష్ణా కాలనీ లోని అంగారిక టౌన్ షిప్ ప్లాట్ల వేలం ద్వారా వచ్చిన మొత్తం దాదాపు 150 కోట్ల రూపాయలు గత ప్రభుత్వం వాడుకుందని కనీస సదుపాయాలు కల్పించాలన్న సోయి కూడా వాళ్లకు లేదని సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పెద్దలతో అధికారులతో మాట్లాడి సుడా చైర్మన్ గా శాయశక్తులా కృషి చేస్తున్నానని రెండు కోట్లతో అంతర్గత రోడ్లు ఫార్మేషన్ చేశామని 20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామనీ అప్పుడు అమ్మగా మిగిలిన 32 ప్లాట్లను విక్రయించి వచ్చిన రూపాయలతో అయినా అభివృద్ధి చేయడం కోసం కలెక్టర్ ద్వారా హౌసింగ్ డిపార్ట్మెంట్ అనుమతి కోరామని నరేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్

**- అధికారుల విచారణ**

**- అంగన్వాడి కోడిగుడ్లు విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటాం**







**హుజురాబాద్, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :** ప్రజా జ్యోతి దినపత్రిక "అంగన్వాడీల చేతివాటం... అంగట్లో పౌష్టికాహారం..." అనే శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శుక్రవారం విచారణ చేపట్టారు. పట్టణంలోని కరీంనగర్ లోని రేణుక ఎల్లమ్మ వైన్స్ పర్మిట్ రూమ్ యజమానిని విచారించిన అనంతరం ఆయన చెప్పిన వివరాలు ప్రకారం రంగాపూర్ లోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. సమగ్ర విచారణ అనంతరం పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుగుణ తెలిపారు. ఈ విచారణలో ఆమె వెంట శిరీష, రఫీ, పద్మ తదితరులు ఉన్నారు.

# డప్పు కళాకారులకు టి షర్టులు అందజేత

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు గోపగోని బుచ్చి లింగయ్య లక్ష్మి లా జ్ఞాపకార్థం కుమారులు గోపగోని రాజయ్య శంకర్ సారయ్య గౌడ్ లు డప్పు కళాకారులకు శుక్రవారం రోజున టీ షర్టులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ నక్కల కొమురయ్య పింగిలి మల్లారెడ్డి సునీల్ రావు కుశ సతీష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సాహితీవేత్తల నిలయం నారాయణపూర్

### బాల సాహిత్య పుస్తకాన్ని కె.వి.రమణాచారి

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 18( ప్రజాజ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం రోజు మాజీ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి పెద్ద బడిలో చిన్నపిల్లల కథలు అనే బాలసాహిత్య పుస్తకాలు ,కేంద్ర అవార్డు గ్రహీత బహుభాషా కోవిదులు నలిమెల భాస్కర్, ఆవిష్కరించారు.

## నవభారత సాక్షరత కార్యక్రమం పై శిక్షణ

**ముస్తాబాద్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి**



ముస్తాబాద్ మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని ఉపాధ్యాయులకు మండలంలోని అన్ని గ్రామాల,వివోఏలకు నవభారత సాక్షరత కార్యక్రమం (ఉల్లాసు)పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు ఇట్టి కార్యక్రమం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో చదువురాని వారికి 15 నుంచి 65 ఏళ్ల వయసు వారికి సాయంత్రం వేళలో చదువు నేర్పటం పూర్తిస్థాయి అక్షరాస్యత మండలంగా చేయడం కోసం ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇట్టి శిక్షణ కార్యక్రమానికి ఆర్పీలుగా రాజన్న వినీల వ్యవహరించారు ఇట్టి కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు అన్ని గ్రామాల వివోఏలు ఎమ్మార్పీ సిబ్బంది, సి ఆర్పిలు పాల్గొన్నారు

## మృతురాలు కుటుంబానికి కేకే మహేందర్ రెడ్డి ఆర్థిక సహాయం



**ముస్తాబాద్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి**
ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందిన అల్వాల అనసూర్య ఆరోగ్యం బాగాలేక మృతి చెందగా. అనసూర్య కుటుంబం కు పేదరికంలో ఉన్నారని తెలుసుకొని తన వంతు సాయంగా సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నేతను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 19: (ప్రజాజ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు దేవుని రమేష్ కూతురు లాస్య ఇటీవల అనారోగ్యంతో ఆకస్మిక మరణం చెందగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ను ఓదార్చి పార్టీ పరంగా అండగా ఉంటామని అంతయ్య వారికి భరోసా కల్పించారు. అంతయ్య వెంట మాజీ వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య,ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,సిద్ధన్న,శ్రీనివాస్,పొన్నం శంకర్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# విద్యార్థులు బాగా చదివి విద్యలో రాణించి గురువుల,పేరు నిలబెట్టాలి



పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుమల మనోహరాచార్యులు అధ్యక్షతన, ప్రాణహిత ఎడ్యుకేషన్ ట్రస్ట్ సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కె.వి రమణాచారి ,నలిమెల భాస్కర్ పాల్గొని ప్రసంగించారు .నారాయణపురం గ్రామంతో తనకున్న అనుబంధాన్ని గ్రామస్తులు, గురువులు, మిత్రులనుతో ఉండే అనుబంధాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు బాగా చదివి విద్యలో రాణించి గురువులకు, గ్రామానికి కన్న తల్లిదండ్రులకు పేరు నిలబెట్టాలని సూచించారు.పుస్తకంలో కథలు రాసిన విద్యార్థులను పుస్తక రూపకల్పనకు రచనలకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విఆర్ శర్మ ,గారి పెల్లి అశోక్ ,అంజన్ రెడ్డి ,సహకారం అందించి ఉపాధ్యాయులను అభినందించారు. తెలంగాణ సార్వత్రిక పరిషత్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బాలల సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న తీరును వివరించారు .అనంతరం కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్ మాట్లాడుతూ నారాయణపూర్ లో గొప్ప గ్రామం అని పలువురు సాహితీవేతలకు కవులకు కళాకారులకు భాషా వేతలకు కవి పండితులకు కలిగిన కలిగి ఉన్న గ్రామం అని అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు ఉద్యోగులు ఉన్నారని కొనియాడారు అట్టి వారందరి పేర్లను ప్రస్తావించి విద్యార్థులకు అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించి భావి జీవితాలకు బాటలు వేసుకోవాలని తెలిపారు .పెద్ద బడిలో చిన్న పిల్లల కథలు అనే బాలసాహిత్యాన్ని రచించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు నర్రా అంజిరెడ్డి మాటలు ఆకట్టుకున్నాయి? కార్యక్రమంలో బాల సాహితీవేతలైన విద్యార్థి, విద్యార్థులు వారి తల్లిదండ్రులను అభినందించి చాలువాతో సన్మానం సన్మానికి బహుకరించారు. ప్రాణహిత ఎడ్యుకేషన్ ట్రస్టు నిర్వాహకులు అయిన దివంగత కందుకూరి రమణ కుమారుడు డాక్టర్ అరుణ్ ,లింగాల సుదర్శన్ ,మోతి దేవారెడ్డి ,జవ్వాజి అశోక్ ,మద్దికుంట లక్ష్మణులు , మండల విద్యాధికారి గాలిపల్లి కృష్ణ హరి ,తిరుమల మనోహరా చారి ,సుధాకర్, నలమల సత్యనారాయణ, బొమ్మ కంటి రమేష్ ,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, గంప నాగేందర్, శ్రీనివాస్ రెడ్డి, శైలజ, అంజన్ రెడ్డి ,శ్రీకాంత్ ,శ్రీనివాస్, ప్రభాకర్ ,రాజులు ,ఇబ్రహీంలు ,పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**
క్రీడల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు దూసుకుపోవాలని, క్రీడల్లో ప్రతిభ కనబరచాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో అండర్ 14, 17, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై, మి నుపాల ప్రకాశరావు ప్రారంభించారు. రెండు రోజులు జరిగే జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించనుండగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని అప్పుడే విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని, విద్యతోపాటు ప్రతి విద్యార్థికి క్రీడల్లో నైపుణ్యం పెంచేందుకుగాను క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసే విధంగా క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్వతహాగా ఇదే కళాశాలలో విద్యార్థిగా క్రీడాకారునిగా ఉన్నారని, క్రీడలకు మంచి ప్రోత్సాహం ఇస్తున్నారని క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. సుల్తానాబాద్ పట్టణం మొదటి నుండి క్రీడాకారులకు పుట్టినిల్లు వంటిదని ఇక్కడి నుండే క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందారని, మాజీ దివంగత ఎమ్మెల్యే బిరుదు రాజమల్లుతోపాటు, దివంగత పారుపల్లి వైకుంటపతి మొదలుకొని నేటి వరకు ఉన్నటువంటి రాజకీయ నాయకులు అందరూ క్రీడాకారులు గానే ఉన్నారని స్పష్టం చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో భాగంగా శుక్రవారం అండర్ 14, 17, బాలికల విభాగంలో వాలీబాల్ కోకో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ప్రకాశరావు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలో నాలుగు జోన్లకు చెందిన క్రీడాకారులు హాజరై తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు డిసిపి కరుణాకర్ ఏసిపి గజ్జి కృష్ణ చేతులమీదుగా బహుమతిని అందించారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యా ల రవీందర్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి రాజలింగం, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సిఐలు రాజు, సుబ్బారెడ్డి జిల్లా డిబి సిడిఓ రంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, డి వై ఎస్ ఓ అక్కపాక సురేష్, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్, మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కుమార్ కిషోర్, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, జిల్లా పేటా కార్యదర్శి సురేందర్, పేటా అధ్యక్షులు దాసరి రమేష్, తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించాలి

## ఎమ్మెల్యే ఎం ఎస్. రాజ్ ఠాకూర్



**గోదావరిఖని , సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**
దసరా ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం దసరా ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ,దసరా పండుగలను ప్రజలు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకునేలా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, విభాగాలు తగిన ఏర్పాట్లు చేసి సహకరించాలని కోరారు.సింగరేణి సౌజన్యంతో గత ఏడాది స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించామని,ఈ ఏడాది కూడా సింగరేణి గతంలో కంటే మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.దసరా ఉత్సవాల నిర్వహణకు ఎన్టీపీసీ నిధులు మంజూరు చేయగా రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో పనులు చేపట్టామని,ఇదే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తూ మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరారు.ఆర్ ఎఫ్ సి ఎల్ కూడా ఉత్సవాల నిర్వహణలో భాగం పంచుకోవాలని,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని,ఉత్సవాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను కోరారు.స్టేడియంలో రావణ వధతో పాటు వినోదభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు.అమ్మ వారి విగ్రహాలను ప్రతిష్టించే వారు పూర్తిగా రోడ్డును ఆక్రమించకుండా కనీసం అంబులెన్స్ వెళ్ళడానికి దారి ఉంచాలన్నారు.మండపాల ఏర్పాటు కోసం రోడ్లు తవ్వవద్దని ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలన్నారు.రోడ్లను తవ్వుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే జరిమానా విధిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.నగరంలో జరుగుతున్న ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరిస్తున్న అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.త్వరలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలన్నారు.గడువు తక్కువగా ఉన్నందున ఏర్పాట్లు వేగవంతం చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు.కార్పొరేషన్ ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారులన్నారు.

**ప్రభుత్వ రంగ సంస్థల సహకారంతో ఉత్సవాలను నిర్వహిస్తాం**
**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ**
సింగరేణి,ఎన్ టిపిసి,ఆర్ఎఫ్‌సి ఎల్,జెన్ కో,ఎన్ పిడిసి ఎల్,పోలీస్ తదితర అన్ని విభాగాల సహకారంతో బతుకమ్మ పండుగ,దసరా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.బతుకమ్మ ఆడే,నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం,కీలక ప్రాంతాల్లో లైటింగ్ఏర్పాట్లు చేస్తామన్నారు.గోదావరినది వద్ద కూడా అన్ని విభాగాల సహకారంతో నిమజ్జన ఏర్పాట్లు చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఎసిపి ఎం.రమేష్,సింగరేణి ఆర్జీ వన్ జి ఎం,లలిత్ కుమార్,సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి,డి జి ఎం సివిల్ వర ప్రసాద్,ఆర్ఎఫ్ సి ఎల్ మేనేజర్ శుక్లా,వంశీ కృష్ణ,టి జీఎన్‌పిడిసిఎల్.డి ఇ ప్రభాకర్,ఎ డి ఇ లు వెంకటేశ్వర్లు,రమేష్,జిల్లా మత్స్య శాఖాధికారి నరేష్ కుమార్,కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు,డిప్యూటీ తహశీల్దార్ బి.లక్ష్మీ,ఫైర్ ఆఫీసర్ రాజేశం,ఎన్ టి పి సి అధికారులు సూర్య నారాయణ,కార్తీక్,వన్ టౌన్ సి ఐ ఇంద్రసేనా రెడ్డి,ట్రాఫిక్ సి ఐ రాజేశ్వర్ రావు,ఎస్ ఐ హరి శంకర్,సింగరేణి అధికారులు రవీందర్ రెడ్డి,శ్రావణ్ కుమార్,మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి,ముస్తాఫా,నాయకులు తానిపర్తి గోపాల్ రావు,ప్రకాష్,రమేష్,రాజి రెడ్డి పాల్గొన్నారు.

# జై గౌడ జిల్లా అధ్యక్షులుగా పందిర్ల లింగం గౌడ్

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 18( ప్రజా జ్యోతి)**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పందిర్ల లింగం గౌడ్ ను జై గౌడ ఉద్యమ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . ఈ సందర్భంగా జాతీయ జై గౌడ ఉద్యమ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర జై గౌడ ఉద్యమ అధ్యక్షులు గుండ్రావత్ నారా గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు .ఎల్లారెడ్డిపేట జై గౌడ ఉద్యమ మండల అధ్యక్షులుగా ఆరేళ్ల రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంటా వెంకటేష్ గౌడ్ ను నియమించారు .రాష్ట్ర జై గౌడ ప్రధాన కార్యదర్శి ముష్కం దత్తాత్రేగౌడ్, మానుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ ,శంకర్ గౌడ్ ,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగు మురళి గౌడ్ ,ఏదుల ఈశ్వర్ గౌడ్ ,పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ,హరీష్ గౌడ్ ,పరశురామ్ గౌడ్ ,బత్తిని పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు గొడుగులను పంపిణీ చేసిన మాజీకార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్

**చిగురుమామిడి సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన హైదరాబాద్ యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహీమత్ నగర్ డివిజన్ ల్లోని ఎస్పిఆర్ హిల్స్ లోని ఎన్ఎస్ బి లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న దాదాపు 100మంది విద్యార్థులకు యూసఫ్ గూడా మాజీకార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్ శుక్రవారం గొడుగులను అందజేశారు.ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ వరుసగా కురుస్తున్న వర్షాలతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని పలువురు తన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి విద్యార్థులకు గొడుగులను అందజే సినట్లు చెప్పారు.ఈ సందర్భంగా మురళి గౌడ్ కు విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు.పాఠశాల విద్యార్థులకు ఎలాంటి అత్యఅవసరం ఉన్న తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.

# మద్యం కు బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య



**ముస్తాబాద్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి**
మద్దికుంట గ్రామానికి చెందిన కదిరే హరీష్ సన్నాఫ్ నరసయ్య ఏజ్ 29 అతను కొన్ని సంవత్సరాలుగా తాగుడుకు అలవాటు పడి ప్రతిరోజు తాగి వస్తు కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండే వాడని అతని ప్రవర్తన వలన తన భార్య తన పుట్టింటికి వెళ్ళింది అప్పటినుండి హరీష్ ఇంకా ఎక్కువగా తాగుడుకు బానిసై సెప్టెంబర్ 19 రోజున సాయంత్రం ఏడు గంటలకు పొలం వద్దకు వెళుతున్నానని చెప్పి పొలం వద్దకు వెళ్లి జీవితంపై విరక్తితో అక్కడనే పురుగుల మందు త్రాగి చనిపోయాడని మృతుని తండ్రి కదిరే నరసయ్య యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు

# ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో సైబర్ వారియర్

**సైబర్ నేరాల నియంత్రణలో వారిదే కీలక పాత్ర**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి:**



సైబర్ నేరాల నియంత్రణకు,మోసపోతున్న బాధితులకు అండగా ఉండేలా ప్రతీ పోలీస్ స్టేషన్‌లో ఒక సైబర్ వారియర్ ఉంటారని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సైబర్ వారియర్‌లతో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణలో సైబర్ వారియర్లు కీలక పాత్ర వహిస్తారని అన్నారు,నిరంతరం పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టి ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని వారియర్లకు సూచించారు.ఆన్‌లైన్‌లో వచ్చే అపరిచిత లింక్‌లు,ఫిషింగ్ మెసేజ్‌లు,గుర్తు తెలియని ఏపీకే ఫైళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలి లేదా **www.cybercrime.gov.in** వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ కోసం సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను లేదా 8712665866 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో తరపున ప్రతి సైబర్ వారియర్‌కు జారీ చేసిన ప్రత్యేక టీ-షర్టులను కమిషనర్ గౌస్ ఆలం అందజేశారు.సైబర్ నేరాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకోవడానికి అవసరమైన శిక్షణ కూడా వారికి ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ కోత్వాల్ రమేష్,సీఐ సునీల్ కుమార్,సీఐ సరిలాల్,ఎస్సై జోష్నా, సైబర్ వారియర్లు పాల్గొన్నారు.

# డంపు యార్డు కోసం కదిలిన గ్రామం

**మండల అధికారులకు విన్నవించిన సమస్య**

**స్పందించిన అధికారులు**

**రామడుగు,సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి)**
డంపు యార్డు కోసం గ్రామం ఏకమై అధికారుల వద్దకు వెళ్లి సమస్యను విన్నవించుకున్నారు. వివరాల్లోకి వెళితే... రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గత కొద్ది సంవత్సరాల క్రితం గ్రామంలో డంపు యార్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇట్టి డప్పు యాడును ఆనుకొని పలు గృహాలు ఉండటంతో దుర్వాసనతో విష జ్వరాల పాలు అవుతున్నారని అంతేకాకుండా డంపు యార్డులో కుక్కలకు ఆవాసంగా ఉండి కొద్ది రోజుల క్రితం నలుగురిపై దాడి చేశాయని అధికారులకు తెలిపారు. ఇప్పటికైనా సమస్య తీవ్రతరం కాక ముందే స్పం దించి డంపు యార్డును మరోచోట ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలోని పిన్నకుంటలో నల్లాల భావి నీరు కలుషితం కావడం వల్ల విష జ్వరాలు ప్రబలుతున్నాయని దీనిపై కూడా స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలలో హిందీ దివాస్



ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఎల్లారెడ్డిపేటలో, జెడ్ పి ఎస్ రాచర్ల బొప్పాపూర్ పాఠశాలలో హిందీ దివాస్ నిర్వహించారు .గోన బాల్రెడ్డి ,హిందీ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించగా బోప్పాపూర్ పాఠశాలలో మధుమాలతి ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో హిందీ దివాస్ ను నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. భారతదేశంలో హిందీ అత్యధిక మాట్లాడే భాషగా పరిణతి చెందింది ప్రతి విద్యార్థి హిందీ నేర్చుకుంటే భారతదేశంలో ఎక్కడైనా బతకవచ్చునని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో హిందీ మాట్లాడుతున్న భాష ప్రాచీన భాషగా ప్రావీణ్య పొందిందని అన్నారు .ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ శర్మ, కె సంధ్యారాణి పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధు మాలతి, కిష్టారెడ్డి, బాలయ్య ,రామ్మోహన్ ,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## నేరస్థులకు శిక్ష పడేలా సమన్వయంతో కృషి చేయాలి

**లోక్ అదాలత్‌లో 3130 కేసుల పరిష్కారం**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి:** నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో కృషి చేయాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు,శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ ప్రాసిక్యూషన్ విభాగం పనితీరును సమీక్షించేందుకు జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13న జరిగిన లోక్ అదాలత్‌లో 3130 కేసులను పరిష్కరించినందుకు అధికారులను,సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ డి శరత్ , అడిషనల్ పీపీ,పీపీ లు జి లక్ష్మణ్ , రంజిత్ కుమార్ , వీరాస్వామి లతో పాటు ఏసీపీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ తిరుమల్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిధులు మంజూరు పట్ల కాంగ్రెస్ సంబరాలు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ తారుపల్లి గ్రామాల మధ్యలో గల నక్కల వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి కోటి 50 లక్షలు పెద్ద రాతుపల్లి గ్రామం నుండి కూనారం గ్రామం వరకు బీటీ రోడ్డు వెయ్యడానికి 10 కోట్ల నిధులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంజూరు చేశారు నిధులు మంజూరు పై తారుపల్లి పెద్ద రాతుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచ పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలి

**- లాభాల్లో వాటా కార్మికుల హక్కు**

**- సింగరేణి లాభాల వాటా కోసం టీబీజీకేఎస్ ముట్టడి**

**- పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**




**రామగిరి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, అందులో 35% వాటాను కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కార్మికులు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ కార్పొరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి నేతృత్వంలో సెంట్రల్ కమిటీ సభ్యులు, 11 ఏరియాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పోలీసులు ఉదయం నుంచే నాయకులను అడ్డుకోవడానికి ప్రయత్నించి నప్పటికీ, వారు చాకచక్యంగా కార్యాలయానికి చేరుకొని నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం 33% లాభాలు ఇస్తామని ప్రకటించి చివరికి కేవలం 16.9% మాత్రమే ఇచ్చారని, కార్మికులపై అన్యాయం జరిగిందని తీవ్రంగా విమర్శించారు. ఈసారి ఎలాంటి తిరకాసు లేకుండా 35% వాటాను కార్మికులకు అందించాల్సిందేనని డిమాండ్ చేశారు. దసరా పండుగ సమీపిస్తున్న వేళ లాభాలను వెంటనే ప్రకటించాలని, లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సెంట్రల్ ఉపాధ్యక్షులు మంగిలాల్, కూసన వీరభద్రం, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, బండి రమేష్ గౌడ్, మేడిపల్లి సంపత్, బడిదల సమ్మయ్య, నాగేల్లి వెంకటేశ్వర్లు, గడప రాజయ్య, ఆర్జి-3 సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, శ్రీనివాస్ రెడ్డి, ఊరడి రమేష్, చిలకలపల్లి శ్రీనివాస్, బొడ్డు వినయ్, ఓసి టు వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ చిప్ప సురేష్, ఓసి టు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ వీరగోని సంతోష్ గౌడ్, ఏఎల్‌పీ నాయకులు సందీప్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక

**కోనరావుపేట సెప్టెంబర్.19(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలంలోని 28 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై శుక్రవారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్డీఓ శేషాద్రి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు మండలంలోని 28 గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో జరిగిన రూ.7 కోట్ల 46 లక్షల ఖర్చుతో వివిధ రకాల పనులను చేసినట్లు అధికారులు వెల్లడించారు. పనుల్లో జరిగిన అవకతవకలను వెల్లడించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ శేషాద్రి మాట్లాడుతూ... గ్రామపంచాయతీలో చేపట్టిన పనుల్లో జరిగిన అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. పనుల్లో జరిగిన అవకతవకలను గుర్తించి ఈజీఎస్ పనుల్లో మొత్తం రూ.42440, పంచాయతీరాజ్ పనుల్లో రూ.50051మొత్తం



రూ.92491 ఫెనాల్టీ వేసి రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, సోషల్ ఆడిట్ విజిలెన్స్ ఆఫీసర్ బి రామారావు, ఏవీఎం అరుణ్ కుమార్, ఎంపీఓ ఆరిఫ్, పీఆర్ ఏఈ అంజయ్య, ఎస్ఆర్పి సాంబశివ చారి, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందులో కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పన చర్యలు**

**అక్టోబర్ 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ ప్రారంభించాలి**

**విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్-19:** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అకాడమిక్ పరంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , మరియు మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల తనిఖీ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రాథమిక పిల్లలకు కనీసం చదవడం, రాయడం వచ్చేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి వరకు డిజిటల్ తరగతుల ద్వారా బోధన జరగాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాల సాధన కోసం దసరా తర్వాత అక్టోబర్ 6 నుంచి సాయంత్రం స్టడీ అవర్స్ ప్రారంభించాలని, దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం విద్యుత్, అంతర్గత/అప్రోచ్ రోడ్డు , టాయిలెట్స్ మొదలగు కనీస వసతుల ప్రస్తుత స్థితిగతుల పై ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి సంబంధిత మండల ఏఈ తో కలిసి రిపోర్ట్ తయారుచేసి అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-19:** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఓటర్ల జాబితా ను, 2025 ఓటర్ల జాబితా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్ సంబంధించి డెస్క్ వరకు సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ప్రస్తుత ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలలో పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2004 మధ్యలో ఉంటే కేటగిరి సి,2004 తర్వాత ఉంటే కేటగిరి డీ కింద పరిగణించడం జరుగుతుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఈఆర్వో అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ విభాగం విజయ్, పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్-19:** విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదర్శ పాఠశాలలు, కేజిబీవీ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఎఫ్.ఆర్.ఎస్, పాఠశాలలో వసతుల కల్పన, అకాడమిక్ ప్రోగ్రెస్ పై వివరాలు తెలుసుకుని కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ఆదర్శ పాఠశాలలు, కేజిబీవీ లలో ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని, ప్రతి రోజూ కనీసం 90 శాతం మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు గైర్హాజరయ్యే విద్యార్థులను రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు.ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాడమిక్స్ పరంగా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డీఈవో మాధవి, జి.ఈ.సి.ఓ.కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సదరం క్యాంప్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యూ.డి.ఐ.డి కార్డులో జారీకు సదరన్ క్యాంపుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-19:** గోదావరిఖని ఆసుపత్రి నందు సదరన్ క్యాంప్ నిర్వహణకు కట్టడితమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యూ.డి.ఐ.డి కార్డు ల జారీకు సదరన్ క్యాంపుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, క్యాంపు నిర్వహణ వివరాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన సదరన్ సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి కార్డు జారీ అంశంలో ఆలస్యం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. క్యాంపుల సందర్భంగా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ దివ్యాంగుల అంగవైకల్య శాతం నిర్ధారణ పక్కాగా ఉండాలని అన్నారు. సదరన్ క్యాంపు నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన మేర వసతులు కల్పించాలని, క్యాంపు నిర్వహణ దివ్యాంగులు ఎదురు చూసేందుకు రూము, అవసరమైన కుర్చీలు, సమీపంలో దివ్యాంగులు వినియోగించేలా టాయిలెట్ ఇతర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని , జిజిహెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ రాజు, ఈడిఎం కవిత, ఏ .పి.యం.రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాలు

**కొనరావుపేట: సెప్టెంబర్.19(ప్రజాజ్యోతి)**



కొనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో నీ అంగన్వాడి కేంద్రంలో పోషక మాసం సందర్భంగా పిల్లల తల్లిదండ్రులతో వంటల కార్యక్రమం నిర్వహించారు అనంతరం పౌష్టిక ఆహారాలను తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గీత సాయి కృష్ణ శ్రీహరి రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తల్లి తండ్రిజ్ఞాపకార్థం మహిళలకు కోలలు అందజేత



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన కీర్తిశేషులుబాలే చంద్రమ్మ ఐలయ్య లా కుమారుడు బాలే శివప్రసాద్ వారి తల్లి తండ్రి జ్ఞాపకార్థం మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా కోలలను శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు మహిళలు గ్రామస్తులు ఆయనను అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ముష్కే రవి మేడి అశోక్ గౌడ్ ముసుకు మధుకర్ గుడ్ల శ్రీనివాస్ అనుముల రాజిరెడ్డి బక్కల రామన్న చీర ఓదెలు రానవీణ రామస్వామి పూస సతీష్ ఎండి రహీంఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారుకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు




**కోనరావుపేట: సెప్టెంబర్.19(ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో లోకిని ప్రశాంత్ కు చెందిన కారు కు పెట్రోల్ పోసి నిప్పంటించడంతో కాలిపోయింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లోకిని ప్రశాంత్ సొంతంగా కారు కొనుగోలు చేసి కారు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే తన కారు ను ఇంటి ముందు ఉంచి పడుకున్నాడు. అర్ధరాత్రి రెండు గంటలకు కారు అలారం మోగడంతో బయటకు వచ్చి చూడగా మంటల్లో కాలిపోతుంది. ప్రశాంత్ వెంటనే మంటలను ఆర్పివేశాడు.కానీ అప్పటికే కారు లోపల మొత్తం కాలిపోయింది. పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సుమారు రూ పది లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. కారును తగలబెట్టిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాడు

## పెద్దపల్లిలో ఏసిబి కార్యాలయం ఏర్పాటు చేయాలి

**రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లాధ్యక్షుడు రాజేష్**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్19:**



జిల్లాకేంద్రంలో అవినీతి నిరోధక శాఖా కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన అనంతరం రాజేష్ మాట్లాడుత, ఏసిబి కార్యాలయముతో పని అవసరమున్నా ప్రతీ సారి ప్రజలు కరి నగరుకు వెళ్ళవలసి వస్తున్నదని తెలిపారు. పెద్దపల్లిలో కార్యాలయ్మ ఏర్పాటు చేసినట్లయితే అందరికి సౌకర్యవంతంగా ఉంటుందని రాజేష్ పేర్కొన్నారు. పట్టణంలోని ముఖ్య కూడళ్ళలో అవినీతి నిరోధక శాఖ అధికారుల సెల్ నంబర్లను ప్రజల్కు కనిపించేలా ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుతో సత్తాచాటుతాం

**బిజెపి జిల్లామీడియా కన్వీనర్ శ్రీనివాసరావు..**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి,(ప్రజా జ్యోతి):**



సెప్టెంబర్19: భారతీయ జనతాపార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి తనవంతు సహకారమందిస్తానని నూతన జిల్లా మీడియా కన్వీనర్ వెళ్ళంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటి గెలుపును సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. 30యేళ్ళుగా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన తనను గుర్తించి మీడియా కన్వీనర్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జర్నలిస్టులందరికి తెలియజేసేందుకు పాటుపడతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తదితరులకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## టి హబ్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 19:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టి - హబ్ దయాగ్నొస్టిక్స్ ఇంటర్ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వి. వాణిశ్రీ శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో టి-హాబ్ దయాగ్నొస్టిక్స్ కేంద్రం ప్రారంభం అయిన నాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా కొనసాగుతున్నదని అన్నారు. గత పక్షం రోజులు గా పెద్దపల్లి లో టి- హబ్ పనిచేయడం లేదు అని ఒక దినపత్రిక లో తప్పుడు సమాచారం వలన పొరపాటుగా ప్రచురితం అయ్యిందని తెలిపారు. అందుకే నేడు టి-హబ్ ను సందర్శించడం జరిగింది, టి-హబ్ పనిచేస్తుంది కావున ఈ సౌకర్యాన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలు అవసరమైన ప్రజలు వినియోగించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మంథని, సుల్తానాబాద్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంతోపాటు జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లి నుండి రక్త పరీక్షలు సేకరించి టి-హాబ్ కు నిర్ధారణ పరీక్షలకు పంపిస్తారు. టి-హాబ్ యందు 56 రకాల నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ నెలలో 7444 రోగుల నుండి 24414 రక్త పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు

# "దళితుల అభ్యున్నతికి పాటుపడతా

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 19:**

దళిత జర్నలిస్టుల అభ్యున్నతికి పాటుపడతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర మహాసభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన దళిత జర్నలిస్టులను కలుసుకోవడం ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-%"దళిత సోదరుల హక్కులు దక్కించుకోవడమే ప్రధాన లక్ష్యం" అన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో దళితుల సమస్యలపై ఇప్పటికే చర్చ జరిగినట్లు గుర్తు చేశారు. బడ్జెట్‌లో 18 శాతం నిధులు కేటాయిస్తే దళితుల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని అభిప్రాయప డ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నప్పటికీ, దళితుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "మీ సమస్యలను నేను స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా" అని మంత్రి భరోసా



ఇచ్చారు.దళితుల అభ్యున్నతికి తన తండ్రి కాకా వెంకటస్వామి గారు చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, "నేను కూడా అదే మార్గంలో నడుస్తూ దళితుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా" అని స్పష్టం చేశారు.రైతు బంధు పథకాన్ని అమలు చేస్తున్నప్పుడు దళితుల భూమి సమస్యపై అన్యాయం జరగకూడదని అప్పుడు కూడా తన కుటుంబం అభిప్రాయం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. "దళితుల కోసం నేను ఎల్లప్పుడూ మీతో ఉంటా, మీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తా" అని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# కార్యకర్తలే పార్టీకి బలం... బీఆర్ఎస్ పార్టీ పటిష్టం

**చల్మెడ లక్ష్మీనరసింహ రావు**

**మల్కపేటలో బీఆర్ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం**

**కోనరావుపేట: సెప్టెంబర్.19(ప్రజా జ్యోతి)**

కార్యకర్తలే పార్టీకి బలం బలగమని,బీఆర్ఎస్ పార్టీ మరింత పటిష్టంగా ఉందని బీఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహా రావు అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మల్కాపేటలో బీఆర్ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మరింత పటిష్టంగా ఉందని అన్నారు. కెసిఆర్ దమ్మున్న నాయకుడని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ గుర్తులను ఎవరు చేరుపలేరని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి 22 నెలల్లో ప్రజల్లో వ్యతిరేకతను ఎదుర్కొంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో పదవులు అనుభవించి పదవుల మీద వ్యామోహంతో కొందరు పార్టీ నుండి వెళ్లారని ఒకరో ఇద్దరో పార్టీ మారినంత మాత్రాన పార్టీకి జరిగే నష్టం ఏం లేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులకు పరిమితిమే అవుతుందని, ప్రజా పాలన అంటే ప్రజలకు అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. రైతులకు సరిపడా యూరియాను




అందించలేని నాయకుడు ఎందుకని ప్రశ్నించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతామనే భయంతో ఎన్నికలకు ముందుకు రావడంలేదని విమర్శించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మెన్ సంకినేని రామ్మోహన్ రావు, డైరెక్టర్ సత్యనారాయణ రావు సీనియర్ నాయకుడు రాఘవరెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పర్శరాములు,నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

**మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి**

**ట్రినిటీ డిఎడ్ బిఎడ్ కళాశాలలో అలరించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు**



**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 19:**

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ మున్సిపల్ చైర్మన్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిఎడ్ బి.ఎడ్ కళాశాలలో శుక్రవారం జరిగిన ముందస్తు బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలతో బతుకమ్మను ఎత్తుకొని ర్యాలీగా బయలుదేరి కళాశాల ప్రాంగణంలో ఉంచి బతుకమ్మ పాటలతో దరువు వేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి మన సంస్కృతికి వారధి అయినటువంటి బతుకమ్మ పండుగను తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో అతిపెద్ద పండుగ అని కొనియాడారు ఇలాంటి పండుగను వేరే ప్రాంతీయులు ఇతర సంస్కృతిక కార్యక్రమాలను ఇందులో ఇందులో నిర్వ ఇస్తున్నారని అది సరికాదని మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలని కాపాడుకోవాలని దాండియా నృత్యాలు ప్రధానం కాదని పేర్కొన్నారు.. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ పారె నీటి ప్రవాహం లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుర్ర తిరుపతి రజని జయపాల్ దిలీప్ శర్మ హరి మధుకర్ పి తిరుపతి రమేష్ అనురాధ సుజాత శారద తదితరులు పాల్గొన్నారు..

## సీనియర్ టీచర్ల అనుభవాన్ని గౌరవించండి అనవసర పరీక్షలతో ఇబ్బందుల్లోకి నెట్టకండి



**గొల్లపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సమాజంలో కలకలం రేపుతున్న టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) అంశంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టతనిచ్చి విద్య హక్కు చట్టంలో మార్పులు చేయాలని ఉపాధ్యాయసంఘాలుగళమెత్తుతున్నాయి. ముఖ్యంగా 2010 తరువాత నియామకమైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్‌ను తప్పనిసరి చేయాలన్న డిమాండ్జోరందుకుంది. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్టియు టీఎస్) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు బోయిన్‌పెల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్‌నాథ్ రెడ్డి శుక్రవారం గొల్లపల్లి మండలం వెనుగుమట్లలో జరిగిన ఒక ఘనమైన కార్యక్రమంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ సత్యనారాయణకు సన్మానం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా హాజరైన వారు ఉపాధ్యాయుల హక్కులు, ప్రయోజనాల రక్షణ కోసం ప్రభుత్వాన్ని ఆరాధించారు. వారు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 5 సంవత్సరాలకు పైగా సర్వీసు కలిగిన ఉపాధ్యాయులు వచ్చే రెండేళ్లలో టెట్‌లో ఉత్తీర్ణులు కావాలని లేదా లేకపోతే రిటైర్మెంట్ పొందాలని స్పష్టత ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా నియమించబడ్డ 25 లక్షల మంది ఉపాధ్యాయుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23లో సవరణలు చేయడం అత్యవసరమని, 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ తప్పనిసరి చేయాలని వారు డిమాండ్ చేశారు. గత 15 ఏళ్లుగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) కూడా టెట్ విషయంలో స్పష్టతనివ్వకపోవడంతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జీవో నెంబర్ 51 ద్వారా 2010 ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇచ్చిందని, అందువల్ల సీనియర్ టీచర్లు ఈ పరీక్ష రాయలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అకస్మాత్తుగా సుప్రీంకోర్టు తీర్పు వల్ల వారికి ఉద్యోగ భద్రతే సమస్యగా మారిందని వారు వివరించారు. సభలో ఉపాధ్యాయుల సేవల ప్రాధాన్యతను విశదీకరిస్తూ వారు, దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే సారథులుగా ఉన్న టీచర్లను ఇలా ఇబ్బందుల్లోకి నెట్టకూడదని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. సత్యనారాయణ గారి దీర్ఘకాలిక సేవలను కొనియాడుతూ, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్ రావు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఐలయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హబీబ్, పిఆర్టియు నాయకులు విజయ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల ప్రయోజనాలు కాపాడటంలో ప్రభుత్వ యంత్రాంగం చట్టపరమైన సవరణలు చేయకుంటే దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో పెద్దగందరగోళం ఏర్పడే ప్రమాదం ఉందని ఈ సదస్సులో పలువురు ఉపాధ్యాయ నేతలు హెచ్చరించారు. సీనియర్ ఉపాధ్యాయుల అనుభవాన్ని గౌరవిస్తూ, వారిని అనవసర పరీక్షలతో బాధ పెట్టకుండా న్యాయం చేయాలని వారు పట్టుబట్టారు.

## కనిపించచవా కావాలనే వదిలేసారా





**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి :** జగిత్యాల పట్టణంలోని స్థానిక వాణి నగర్ లోగల మాతా శిశు సంరక్షణ కేంద్రం వెనుకాల గోడను అనుకోని ఉన్న చిన్న కెనాల్ ను అండర్ గ్రౌండ్ పైప్ లైన్ తో కొన్ని సంవత్సరాలు క్రితం మూసివేశారు. అక్కడ అక్కడ చిన్న మ్యాన్ హెల్స్ కట్టి వాటికి పైన స్లాబులు వేయడం మరిచారు. అసలే అక్కడ ఉన్నది ఆసుపత్రి ఈ ఆసుపత్రికి ప్రతి నిత్యం కొన్ని వందల మందిపిల్లా పాపలతో వస్తూ వుంటారు ఆ మ్యాన్ హెల్స్ పై స్లాబ్ లేకుండా ఉండటం మూలముగా ఎవరైన ఇందులో పడి ఏదైన జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు అని పట్టణ ప్రజలు వా పోతున్నారు సంవత్సరం పైన గడుస్తున్న కానీ అధికారులు మాత్రం ఈ మాత్రం పట్టించుకున్న పాపానికి పోలేదు. ఆ ఛాంబర్ ని అలాగే నిర్లక్ష్యంగా వదిలేయడం జరిగింది అలాగే రాత్రి వేళల్లో చీకటిలో వెలుతురు లేక మూల మలుపు ప్రమాదకరంగా ఉంది స్లాబులు అలాగే ఉంచడంతో రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు దీనికి బాధ్యులు? మునిసిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ,కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**





**మల్యాల, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** మల్యాల మండలంలోని వివిధ గ్రామాలలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పర్యటించి వివిధ కుల సంఘ భవనాలకు శంకుస్థాపన చేశారు. కొండగట్టులో అంగన్వాడి భవనం,నుకపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘము, మున్నూరు కాపు సంఘము, మాల సంఘము , అంబేద్కర్ సంఘ భవనాలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఆల్ ఫోర్స్ స్కూల్లో జరిగిన ముందస్తు బతుకమ్మ వేడుకల్లో ఆల్ ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. అలాగే ముత్యం పేటలో మహిళా సంఘం బిల్డింగ్ కు శంకుస్థాపన చేసి మల్యాల మండలం కేంద్రంలో అంగన్వాడి భవనం శంకుస్థాపన అలాగే సర్వాయి పాపన్న విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్యాల మండల రైతు వేదిక లో లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. గొర్రె గుండానికి చెందిన 9 మంది లబ్దిదారులకు దానా పంపిణీ చేశారు. తక్కళ్ళపల్లి గ్రామంలో అంగన్వాడి భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మండలానికి చెందిన అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగన్ పల్లిలో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ను పరిశీలించిన ఎంపిడివో రామకృష్ణ

**కోరుట్ల సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధిః**కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పశువుల అన్నపూర్ణ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ను కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ శుక్రవారం రోజున పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హకీమ్, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సైదు గంగాధర్, బిట్టుకు సహదేవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హిందు కాళికామాత దుర్గ నవరాత్రోత్సవ కరపత్రిక ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్19, ప్రజాజ్యోతి.** జగిత్యాల పట్టణం లోని తీన్ ఖని లద్దు ఖాజా దగ్గర శ్రీ హిందూ కాళికామాత ఉత్సవ కమిటీ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న తృతీయ శ్రీ దుర్గా మాతా శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కప్పలశ్రీకాంత్, జ్ఞానేశ్వర్, కొత్తకొండ వినీత్,యూత్ నాయకులుతదితరులుపాల్గొన్నారు.



# నలంద డిగ్రీ కళాశాలలో ఘనంగా బికాం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్19,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలో ని నలంద డిగ్రీ కళాశాలలో బికాం ,బీబీఏ సీనియర్ విద్యార్థుల చే ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లో అందిస్తున్న ముఖ్యమైన కోర్స్ లు అన్నీ కామర్స్ కు చెందిన స్కిల్స్ అని అవన్నీ బికాం విద్యార్థులకు యూనివర్సిటీ సెలబస్ లోనే ఉన్నాయని విద్యార్థులు డిగ్రీ శ్రద్దగా చదివితే డిగ్రీ తోనే అత్యద్భుతంగా జీవితంలో సెటిల్ అవొచ్చు అని విద్యార్థులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధి గా విచ్చేసిన నవ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ బికాం తో కార్పొరేట్ ఉద్యోగాలు సాధించిన మరియు యూనివర్సిటీ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో బికాం ఫైనల్ ఇయర్ విద్యార్థులు సే నో టు డ్రగ్స్ అనే కాన్సెప్ట్ తో చేసిన షార్ట్ ఫిల్మ్ అందరినీ ఆకట్టుకుంది




ఈ షార్ట్ ఫిల్మ్ లో విద్యార్థులను ఉద్దేశించి జగిత్యాల డిఎస్పీ దురిశెట్టి రఘు చందర్ ప్రత్యేకంగా ఒక మెసేజ్ ఇచ్చి విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా మంచి కెరీర్ ను నిర్మించుకోవాలని చెపుతూ ఈ షార్ట్ ఫిల్మ్ చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మీసేవ కేంద్రం ఏర్పాటు చేయండి

**మెట్ పల్లి ప్రతి నిది, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మీసేవ కేంద్రా న్ని ఏర్పాటు చేసినారు అప్పటినుండి ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది అలాంటిది మీసేవ కేంద్రాన్ని తొలగించారని కోరుట్లకు పట్టణానికి తరలించారని పుకార్లు వినిపిస్తున్నాయి ఈ విషయం కార్యాలయం సిబ్బందిని అడిగిన పట్టించుకోవడం లేదు మెట్పల్లిలో మీ సేవ కేంద్రం ఉన్నట్టా లేనట్ట అని ప్రజలకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెట్పల్లి పట్టణంలోని మున్సిపల్ ప్రాంత సమీపంలో సుమారు 50 శాతం జనాభాకు అందుబాటులో ఉండే మీ సేవ కేంద్రం లేకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మీసేవ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని పట్టణ అభివృద్ధి నియోజకవర్గం సాధన కమిటీ శుక్రవారం మున్సిపల్



కమిషనర్ కి వినతి పత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి అభివృద్ధి నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు తోకల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు నాంపల్లి గట్టయ్య, ఉపాధ్యక్షులు లింగారెడ్డి, గోరుమంతుల సురేందర్, తొగిటి అంజయ్య, పొట్ట ప్రేమ్, గుర్రం విక్రమ్,దేశ్ రాజు దేవలింగం, అచ్చ లింగం, నిరాటి రాజేందర్ మెట్పల్లి అభివృద్ధి నియోజకవర్గ సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా శివాలయంలో అన్నదానం

**అన్నపూర్ణ సేవా సమితి సేవలు అభినందనీయం..**




**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** కుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయం లో అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో విలసాగర్ గ్రామానికి చెందిన స్వర్గీయ ముంజాల వెంకటయ్య - కనకమ్మల జ్ఞాపకార్థం వారి ముగ్గురు కుమారులు శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల పేరిట అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి నిత్య అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్న అన్నపూర్ణ సేవ సమితి నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మన ఇంట్లో జరిగే ఏ కార్యక్రమానికైనా అనవసర ఖర్చులు పెట్టకుండా ఇలా అన్నదానం చేయడం వల్ల పదిమంది పేదల కడుపు నిండుతుంది అని అంతకు మించిన ఆనందం మరొకటి ఉండదని భవిష్యత్తులో చిన్న చిన్న శుభకార్యాలకు వృధా ఖర్చులు పెట్టకుండా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావడం వల్ల మద్దలాదిమంది కి అన్నదానం చేయడం సంతోషం కలిగిస్తుందని ఇలాంటి మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అన్నపూర్ణ సేవా సమితి సభ్యుల సేవలు అభినందనీయమని వారు కొని ఆడారు. ఈ కార్యక్రమంలోయ్ ముంజాల స్వామి, ముంజాల సంపత్, ముంజాల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థులు

**కొడిమ్యాల,సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి):** రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ




జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వేణు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు జిల్లా స్థాయి జూనియర్ పోటీలను నూకపల్లి లోని శ్రీ ప్రతిభ స్కూల్ లో నిర్వహించడం జరిగిందని,ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రిశ్వంత్,తరుణ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా,ఎస్జీఎఫ్ అండర్-17 వాలీబాల్ క్రీడలో మోహన్ జిల్లా స్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. స్పోర్ట్స్ ఇంచార్జ్ భాస్కర్,అధ్యాపకులు,విద్యార్థులు ఈ సందర్భంగా అభినందించారు.

# డిగ్రీ గురుకుల కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి** జగిత్యాల పట్టణంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల లో బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలను ముందస్తు సంబరాలుగా శుక్రవారం రోజు ఆడి,పాడి ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గునుక శ్రీలత కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినులు నృత్యాలు చేస్తూ, కోలాటలాడుతూ ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ముగిసిన భగవత్గీత శిక్షణ తరగతులు

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్19,** ప్రజాజ్యోతి:జగిత్యాల పట్టణంలోని గొల్లపెల్లి రోడ్ విద్యానగర్ ఎల్లంగడి



రామాలయం లో గత 10రోజులుగా గాయత్రి పరివార్ వారు వేముల రాంరెడ్డి చే నిర్వహించ బడుతున్న శిక్షణ తరగతులు ఎంతో వైభవంగా జరిగినవి ఈ శ్రీమద్భగవద్గీత శిక్షణ తరగతులు శుక్రవారం రోజుతో ముగిసాయి. ఈ భగవత్గీత వేములరాంరెడ్డి సవివరంగా భగవద్గీత శ్లోకాలు భోదిస్తుంటే వినే వారు మంత్రం ముగ్దులై వినడం, చదవడం కనిపించింది ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు మనవాళ రంజిత్ కుమార్ ఆచార్య, ఈఓ ఎస్. సురేందర్, ధర్మకర్త డా. వేణు గోపాల్ రెడ్డి, వికాస తరంగిని పొట్ల పెల్లి జమున, శివరాత్రి చిరంజీవి, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం భక్తులు, మాతలు పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో పలువురు తమ స్పందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రంమాట్లాడుతూ భగవద్గీత శ్లోకాలు ప్రతి ఒక్కరూ తప్పకుండా చదవడంనేర్చుకోవాలని,ఈ శ్లోకాలు చదివిన, విన్న, తమ జీవితంలో శుభ పరిణామాలు చోటుచేసుకుంటాయని అన్నారు. వికాస తరంగిణి పొట్లపల్లి జమున నరేష్ రావు మాట్లాడుతూ ఈ భగవత్ గీత చదవడం కాని వినడం కానీ అలవర్చుకుంటే మనిషి మార్పు చెంది చెడు అలవాట్లు కు లోను కాకుండా మంచి మానవత్వం తో వుంటారు అని అన్నారు ప్రతిరోజు వీలైనన్ని కానీ మొత్తము అధ్యాయాలు చదివితే సుమార్గంలో జీవిస్తారు అని తెలిపారు అలాగే లోక కళ్యాణార్థం జరిగే ఇలాంటి మంచి కార్యక్రమాలు రాంరెడ్డిమరెన్నోచేయాలనిఅన్నారు ఆలయ కార్యవర్గ సభ్యులు శివరాత్రి చిరంజీవి తన స్పందన తెలిపారు ఆలయ అర్చకులు శ్రీ వనమల రంజిత్ కుమార్ ఆ చార్య వచ్చిన అతిథులందరికీ భక్తులకు మహదాశీర్వచనం అందించారు. ఈవో ఎస్ సురేందర్ మాట్లాడుతూ ఈ మహా యజ్ఞానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా భద్రతను కాపాడాలి అధికారులు మేలుకోవాలి!

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ అనేక ఇళ్ల ముందు, వీధుల్లో పాత విద్యుత్ వైర్లు వేలాడుతూ ఉండటం, ఎప్పటికప్పుడు కరెంట్ షాక్ కొట్టి ప్రాణ నష్టం కలిగించే ప్రమాదం పొంచి ఉన్నా, సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్న దృశ్యాలు తరచుగా కనబడుతున్నాయి. ఇటీవల ఒక ఇంటి వద్ద వేలాడుతున్న వైరు తొలగించాలని స్థానిక ఏఈ గారి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఆయన స్పందించకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తోంది.



విద్యుత్ లైన్ పాడై ఉండటం, సడలిపోవడం లేదా ఇంటి నుంచి బయటకు వదిలేసిన వైర్లు కరెంట్ ప్రవహిస్తే పెద్ద ప్రమాదమే. వర్షాకాలం వచ్చినప్పుడు తడి గోడలు, తడి నేల ద్వారా ఇండక్షన్ కారణంగా కరెంట్ విస్తరించి పక్కన నిలబడ్డవారిని తాకే అవకాశం ఉంటుంది. చిన్న పిల్లలు ఆడుకుంటూ ఉంటే లేదా వృద్ధులు అజాగ్రత్తగా తగిలితే మరణానికి కూడా దారితీయవచ్చు. స్పార్కింగ్ జరిగి అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశమూ ఎక్కువ. అంటే, ఈ చిన్న నిర్లక్ష్యం మొత్తం కుటుంబాన్ని కన్నీళ్లలో ముంచగలదు.విద్యుత్ శాఖ ఏఈలు, డీఈలు ప్రజా సమస్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఒకసారి ఫిర్యాదు అందిన వెంటనే లైన్‌ను పరిశీలించి, వైర్లు తొలగించి, భద్రత చర్యలు తీసుకోవాలి. కానీ స్పందించకుండా వాయిదా వేయడం చట్టపరంగా కూడా నేరమే. విద్యుత్ చట్టం 2003 ప్రకారం, ప్రజల ప్రాణభద్రతకు విఘాతం కలిగించే ఏ నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించరాదు. ప్రమాదం జరిగాక విచారణలు, కేసులు నమోదు అవుతాయి కానీ ప్రాణాలు తిరిగి రావు.ఇలాంటి పరిస్థితుల్లో బాధితులు రాతపూర్వకంగా మళ్లీ ఫిర్యాదు చేసి, డివిజనల్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌ల వరకు తీసుకెళ్లాలి. 1912 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయవచ్చు. అవసరమైతే మీడియా, పత్రికలు ద్వారా సమస్యను ప్రదర్శించాలి. అధికారులు బాధ్యత మర్చిపోతే ప్రజలు న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడరాదు.ప్రజల ప్రాణాలు దేవుడి వరమైతే, వాటిని కాపాడటం ప్రభుత్వ, అధికారుల ప్రధాన కర్తవ్యమని గుర్తు చేయాల్సిన పరిస్థితి రావడం విచారకరం. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం మానుకుని వెంటనే స్పందిస్తేనే ఇలాంటి విషాదాలు నివారించవచ్చు. ఒక ప్రాణం పోయాక ఎంత విచారణ చేసినా, ఎంత పశ్చాత్తాపం వ్యక్తం చేసినా దాని ప్రయోజనం ఉండదు.ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి అప్పుడు మాత్రమే ప్రమాదాలు తగ్గుతాయి.

## హెూం గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**ఎహెూం గార్డ్స్ సిబ్బంది కి ఉలెన్ జాకెట్స్ %డ% రెయిన్ కోట్స్ పంపిణీ**

**ఎజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**జగిత్యాల, సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి:**జగిత్యాల జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ %డ% రెయిన్ కోట్స్ శుక్రవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి అందజేసిన జిల్లా ఎస్పీ .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ



జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హెూమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విదుల నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ %డ% రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.హెూమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సైదులు ,హెూమ్ హార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి: ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**సైబర్ నేరాల దర్యాప్తు , కేసుల పురోగతి పై ఎస్పీ గారి సమీక్షా సమావేశం**

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 19,(ప్రజా జ్యోతి):** జిల్లాలో నమోదు అయన సైబర్ నేరాల కేసుల విచారణ, దర్యాప్తు వేగవంతం చేయడం లక్ష్యంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా లో నమోదు అవుతున్న సైబర్ నేరాల సంఖ్య సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తు పురోగతి నిందితుల పట్టివేత బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, ప్రతి పోలీస్ అధికారి సైబర్ నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి వెంటనే కేసు నమోదు చేసి బాధితుల డబ్బులు ఫ్రీజ్ చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో లో నమోదైన సైబర్ క్రైమ్ కేసులను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని సి.ఐ లకు సూచించారు. అలాగే జిల్లా సైబర్ సెల్ తో ప్రతి పోలీస్ స్టేషన్ అదికారులు సమన్వయం తో పని చేయాలని తాజా సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని బ్యాంకింగ్ మోసాలు, ఆన్‌లైన్




షాపింగ్ మోసాలు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాకింగ్, లాటరీ మోసాలు, ఉద్యోగాల పేరుతో డబ్బులు దోచుకోవడం వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని వీటి పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 గురించి ప్రజల్లో మరింత ప్రచారం చేయాలని అన్నారు.పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన సదస్సులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.

## 24 గంటల్లో చైన్ స్నాచింగ్ కేసును చేదించిన జగిత్యాల రూరల్ పోలీసులు

**జగిత్యాల,సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగంపల్లి గ్రామంలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసుకు సంబంధించి నిందితుడిని పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో, రూరల్ సిఐ డి.సుధాకర్ పర్యవేక్షణలో, రూరల్ ఎస్సై యన్.సదాకర్ తో సహా నాలుగు టీం లను ఏర్పాటు చేసి, వెతికే క్రమంలో నిందితుడిని పట్టుకొని రిమాండ్ కు తరలించారు అని తెలిపారు. సంగంపల్లి గ్రామం, జగిత్యాల్ రూరల్ మండలంకు చెందిన ఫిర్యాదుదారుడు నేరెళ్ళ గంగన్న అనునతని తల్లి నేరెళ్ళ లచవ్వ యొక్క ఆరోగ్యం బాగలేనందున 2025 సెప్టెంబర్ 18 న ఉదయం అందజా 10 గంటల సమయంలో సంగంపల్లి గ్రామంలోని దగ్గరకు వెళ్ళి డాక్టర్ ను తీసుకరవడానికి పోయిన సమయంలో తన తల్లి ఒక్కతే ఉండడాన్ని గమనించిన గుర్తు తెలియని దొంగా 2025 సెప్టెంబర్ 18 న ఉదయం 10:45 గంటలకు ఇంట్లోని వరండాలో పడుకున్న తన తల్లి దగ్గ కు వెళ్ళి మెడలో నుండి తులం నర బంగారు కుతి కట్టు తెంపుకొని బండి మీద పారిపోయాడని ఇచ్చిన పిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 393/2025, సెక్షన్. 304 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు,ధర్మపురి హైవేలో పొలాస స్టేజి వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమములో పోలీస్ వారిని చూసి




పారిపోతున్న అనుమానితుడిని పట్టుకొని విచారించగ మన్నే గంగరాజం హబ్సీపూర్ గ్రామం, జగిత్యాల రూరల్ మండలం చెందిన నిందితుడిని పట్టుకున్నారు.ఎనిందితుడిని వద్ద నుండి స్వాధీనపరచుకున్న వాటి వివరాలు. 1.తులం నర బంగారు కుతి కట్టు, 2. మోటార్ సైకిల్ ఏపి- 25- ఎల్- 51543.రెడ్మీ మొబైల్ ఫోన్‌జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందనలు తెలిపారు. ఈ కేసును 24 గంటల్లో చేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంలో కృషి చేసిన జగిత్యాల రూరల్ సిఐ డి.సుధాకర్, జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ ,వారి సిబ్బంది ఏఎస్సై మరి.సత్తయ్య,పిసి లు రవీందర్, ఎం.శ్రీనివాస్ ,మోహన్, రమేష్ , ఎన్ శ్రీనివాస్, గంగాధర్,సుమన్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

## పెగడపల్లి తహసీల్దార్ ను సన్మానించిన జగిత్యాల రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్



**జగిత్యాల, సెప్టెంబర్ 19, ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసీల్దార్ గా నియమితులయిన గాలిపెల్లి ఆనంద్ కుమార్ ను తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ జగిత్యాల శాఖ ఘనంగా సన్మానించిన తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ జగిత్యాల. ఈ కార్యక్రమములో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు రాజేందర్ రావు, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, కార్యాలయ నాయబ్ తహసీల్దార్ లాస్య, గిర్ధవార్ శ్రీనివాస్, జమున, సీనియర్ సహాయకులు ఆంజనేయులు, పెగడపల్లి కార్యాలయ గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రాక్ షూట్స్, షూస్ వితరణ



**చొప్పదండి, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రేవెల్లికి చెందిన ముచ్చెర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదిషా ఫౌండేషన్ శుక్రవారం యుపిఎస్, రేవెల్లి పాఠశాలకు రూ. 25000 విలువైన ట్రాక్ షూట్స్, షూస్ ని విద్యార్థులకు అందజేశారు. గతంలో మండల స్థాయిలో ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన కె. సాహిత్య, ఏ.వైష్ణవిలకుఒక్కొక్కరికిరూ.1116నగద ప్రోత్సకాన్నిఅందించారు. హెచ్ఎం ఆనందం మాట్లాడుతూ సదిశ ఫౌండేషన్ పాఠశాలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభావంతులైన నిరుపేదలను ప్రైవేట్ కళాశాలలో సొంత ఖర్చుతో చదివిపిస్తున్న తీరును అభినందించారు.కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత



**కరీంనగర్ రూరల్,సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి:**దుర్శేడ్ లో బతుకమ్మ,దసరా పండుగల ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు మాట్లాడుతూ ఈ నెల 21న అత్యంత వైభవంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ,దసరా పండుగకు దుర్శేడ్ గ్రామంలో అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతిపత్రం అందజేశామని అన్నారు,ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని,ఆడుకునే స్థలంలో పారిశుద్ధ్యం, లైటింగ్ ఏర్పాట్లు వీధులన్నీ క్లీన్ చేసి సౌకర్యవంతంగా ఉండేలా కోరామని తెలిపారు,

## హౌసింగ్ బోర్డ్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియాతో కలిసి హౌసింగ్ బోర్డ్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాజరు పట్టిక, అవుట్ పేషెంట్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవల గురించి ఆరా తీశారు. అధిక రక్తపోటు, మధుమేహం బాధపడుతున్నవారు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్న మందులను వాడుకోవాలని, ప్రైవేట్ మందులపై అనవసర ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు.ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను పరిశీలించిన ఆయన, ఎల్లప్పుడూ శుభ్రత కాపాడుకోవాలని సూచించారు. ఎన్సిడి క్లినిక్లో అసంక్రమిత వ్యాధుల రికార్డులను పరిశీలించి, రోగుల వివరాల నమోదును పరిశీలించారు. అలాగే ఫార్మసీ స్టోర్స్లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను తనిఖీ చేశారు. మహిళా హెల్త్ క్యాంపుల్లో స్క్రీనింగ్ జరిగిన మహిళలకు రీస్క్రీనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రణవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## చెరువు కట్టపై పేరుకుపోయిన చెత్తను తొలగించిన మున్సిపల్ అధికారులు

**జమ్మికుంట,సెప్టెంబర్19( ప్రజాజ్యోతి ):**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ప్రజలకు అవగాహన, మున్సిపల్ కార్యాలయం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం, చెత్తను తొలగింపు కార్యక్రమం నిర్వహించగా మూడో రోజు శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆదేశాల మేరకు పట్టణంలోని నాయిని చెరువు కట్టపై ప్లాస్టిక్, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ నేను స్వచ్ఛత వైపు అంటూ నాయిని చెరువు ప్రాంతంలో ప్లాస్టిక్ తొలగించామని, గడ్డిని తొలగించడం జరిగిందని ఆయన అన్నారు ప్రజలు, యువకులు చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛత వైపు అడుగులు వేసే సమయం ఇది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, జూనియర్ అకౌంటెంట్ అనిల్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందం, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్ తో పాటు బిల్ కలెక్టర్లు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.




## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్-19(ప్రజా జ్యోతి) :**
స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు రాధాబాయి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిస్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :**
ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి








అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ,డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత




**జగిత్యాల టౌన్, సెప్టెంబర్19,ప్రజాజ్యోతి:** జగిత్యాలపట్టణములో2025సెప్టెంబర్20 శనివారం రోజున ఉదయం 09:00 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు ఈ క్రింది ఏరియాలలో జగిత్యాల 11కె వి టౌన్-5 ఫీడర్ మెయింటనెన్స్ దృష్ట్యా జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్-1 సెక్షన్ పరిధిలో కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి , సాయిరాం నగర్, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్ ఏరియా లలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును కావున వినియోగదారులు మాతో సహకరించగలరు అని కే.గంగారం డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ శాఖ జగిత్యాల వారు కోరారు.

## నేటి బాలలే దేశ భవితవ్యానికి పునాది

**సేవాభావం లయన్స్ క్లబ్ లక్ష్యం**

**కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి**

**కోరుట్ల సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి:** నేటి బాలలే రేపటి భారత దేశ భవితవ్యానికి పునాది అని, బాల్యం భవిష్యత్తుకు బాటలు వేసేందుకు లయన్స్ క్లబ్ సేవా భావంతో పని చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోరుట్ల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఏసుకొని గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువుల వితరణ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ సేవే లక్ష్యంగా పెట్టుకొని లయన్స్ క్లబ్ పని చేస్తుందని, ఇందులో భాగంగా గడ్డమీది ఎల్లయ్య గౌడ్-పుష్ప స్మారకార్థం కుమారుడు, కోడలు సునీల్ కుమార్- లహరి సేవా దృక్పథంతో కోరుట్ల ఏసుకొని గుట్ట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులు, అంగన్ వాడీ చిన్నారులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు, గ్లాసులు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ గంటుక సురేష్ బాబు, ఆడెపు మధు, అజయేందర్ రావు, ధనంజయ్, గాజంగి నాగభూషణం, కేజీ కృష్ణ, పుప్పాల ప్రభాకర్, భూ%శీ%రెడ్డి పడాల నారాయణ గౌడ్, గంగుల రాజ శేఖర్, కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాస రావు, ప్రధానోపాధ్యాయులు అజయ్, టీచర్లు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## కోరుట్లలో స్వచ్ఛత హి సేవా..స్వచ్ఛోత్సవ్

**కోరుట్ల సెప్టెంబర్ 19 ప్రతినిధి:** స్వచ్ఛత హి సేవా 2025 కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్వచ్ఛోత్సవ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ దగ్గర ప్రజా మరుగుదొడ్లను పారిశుధ్య కార్మికులు, ఆటో డ్రైవర్లు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహించబడుతుందని, కావున పట్టణంలోని యువకులు, స్వచ్ఛంద సేవ సంఘాలు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మధుయాష్కి గౌడ్ ను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హైదరాబాద్ లోని మధు యాష్కి స్వగృహంలో శుక్రవారం పరామర్శించారు. మధు యాష్కి గౌడ్ త్వరగా కోలుకోవాలని జువ్వాడి కృష్ణారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జువ్వాడి ఆశ్రిత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**కోరుట్ల సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి:** మెట్రో పాలిటన్ సిటీ క్రిమినల్ కోర్టులో, నాగర కర్నూలు కోర్టు ఆవరణలో న్యాయవాదులపై దాడిని నిరసిస్తూ శుక్రవారం కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. చట్టానికి, కోర్టుకు, కక్షిదారులకు మధ్య వారధిగా న్యాయవాదులు విధులు నిర్వహిస్తుంటారని, అలాంటి న్యాయవాదులపైన భౌతిక దాడికి పాల్పడటం అనేది చట్టరిత్యా నేరమన్నారు. భవిష్యత్ లో ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ చట్టం అమలు లోనికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ఉపాధ్యకులు కస్తూరి రమేష్, సీనియర్ ఈసి సభ్యులు కడకుంట్ల సదాశివ రాజు, గోనె సదానంద నేత, తన్నీరు శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, రాజశేఖర్, సుతారి నవీన్, వివేక్, ఉమ, అనిల్, రాము, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన బి తిరుపతి

**తమ ఉపాద్యాయుడి బదిలీ రద్దు చేసి తమ గ్రామానికే పంపాలని కొత్తపేట గ్రామస్తుల విజ్ఞప్తి**

**విద్యాశాఖ అధికారుల తీరుపై మండిపడ్డ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు**

**ఎండపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** తల్లిదండ్రుల తర్వాత ప్రత్యక్ష దైవం గురువు అని చెబుతారు. ఎందుకంటే తల్లిదండ్రులు కేవలం జన్మనిస్తే గురువులు మాత్రం ఆ జీవితానికి పరమార్థం చూపి సరైన మార్గంలో నడిపిస్తూ ఉంటారు. అందుకే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు గురువులకు మధ్య ఒక ప్రత్యేకమైన బంధం ఉంటుంది. అనడానికి కొత్తపేటలోని మండల పరిషత్ ప్రథమి పాఠశాల ఉపాధ్యాయుడు బి .తిరుపతి లాంటి ఉపాధ్యాయుడు తమకు దొరకడం ఎంతో అదృష్టం అంటూ భావిస్తూన్నారు. గ్రామస్తులు కానీ అలాంటి ఉపాధ్యాయుల చివరికి డిప్టేషన్ పై బదిలీ అయ్యి వెళ్లిపోతున్నారని తెలిసి గ్రామస్తులు అధికారుల తీరుపై విమర్శలు చేశారు వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేటలోని ప్రభుత్వ పాఠశాలకు మూడు సంవత్సరాల క్రితం బి.తిరుపతి అనే మ్యాథ్స్, ఇంగ్లీష్ టీచర్ బదిలీపై వచ్చి. విధుల్లో చేరినప్పటి నుండి అందరిలా కాకుండా అప్పటి వరకు స్కూల్ లో ఉన్నటువంటి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి అహర్నిశలు పాటుపడి ముప్పై నుండి నలభై వరకు ఉండే విద్యార్థుల సంఖ్యను 101కు పెంచాడు. అంతే కాకుండా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తు వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం చేయడంతో అనతికాలంలోనే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులలో సదరు టీచర్ తిరుపతిపై ప్రత్యేక అభిమానం కలిగింది. ఈ క్రమంలోనే డిప్యూటేషన్ పేరుతో తిరుపతిని వెల్గొండ గ్రామానికి బదిలీ చేశారు. దీంతో కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యనభిసిస్తున్న విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు తిరుపతి టీచర్ ను అధికారులు బదిలీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు వెనకాడుతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంపొందించి గ్రామ పాఠశాలకు ప్రత్యేక స్థానం కల్పించిన తిరుపతిని బదిలీ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి బదిలీనీ నిలుపుదల చేయాలని మండల, జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందిస్తున్నారు. కొత్తపేట గ్రామంలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 101 మంది ఉండగా తిరుపతిని బదిలీ చేయకముందు ఐదుగురు టీచర్లు ఉండేవారని, తిరుపతి టీచర్ బదిలీతో కేవలం నలుగు టీచర్లతో పాఠశాలలో విద్యను ఎలా బోధిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైన జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి తిరుపతి ని కొత్తపేట గ్రామంలో యధావిధిగా కొనసాగించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.



# రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ లో ప్రతిభ కనబరిచిన సహస్ర ను అభినందించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి:** ఇటీవల వరంగల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ లో ద్వితీయ స్థానం సాధించిన కిష్టంపేట్ గ్రామానికి చెందిన మంగళరావు సహస్ర జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలవగా సహస్ర ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట నాయకులు మాజీ సర్పంచ్ లు కోల శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్,మాజీ డైరెక్టర్ తిరుపతి గౌడ్,కోచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్**




**కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి)** శుక్రవారం కరీంనగర్ బ్యాంకు కాలనీలో గల దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన (డిడియు,జికేవై) పథకం ద్వారా వోక్సి టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న యువతకు మహిళా శిశు సంక్షేమ శాఖ లోని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విభాగం వారు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని ప్రస్తుత కాలంలో యువతకు అనేక ఆకర్షణలు ఉన్నాయని, చెడు అలవాట్లకు బలైపోకుండా వారు తమ విద్యార్థి రోజులను బాగా ఉపయోగించుకోవాలని. యువత మొబైల్ ఫోన్లు మరియు ఇంటర్నెట్ వాడకాన్ని తగ్గించాలని, చెడు అలవాట్లకు బానిస కావడం వల్ల యువత సహనం కోల్పోయి ఒంటరితనానికి గురవుతారు. వారి ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాల గురించి వారికి సరైన అవగాహన అవసరం" అని ఆయన అన్నారు. మంచి మార్గం ఎంచుకొని ముందుకు వెళ్లాలని అన్నారు, శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొంది మీ కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సదుపాయాలు, పోక్సో చట్టం 2012, బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ మమత, శిక్షకులు జక్కుల రాజు, స్పందన, శ్రీనివాస్,యువత విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి)** మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండలంలోని కోతిరాంపూర్ సెక్టార్, పద్మశాలి వీధి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ, పోషణ మాసం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మహిళలు తమ సమస్యలను శుక్రవారం సభలో ఆవిష్కరించి పరిష్కారం పొందవచ్చని సూచించారు. ప్రతి గర్భిణీ, బాలింత తప్పనిసరిగా శుక్రవారం సభలకు హాజరవ్వాలని, ఈ సభల ద్వారా మానసిక ఉత్తేజం పొందడంతో పాటు అనేక సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు పిల్లల సృజనాత్మకత పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో 'షుగర్ బోర్డు' ఏర్పాటు చేసి ఆహారంలో చక్కెర వాడకంతో కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద జిల్లాలో మహిళలకు సుమారు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇవి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. సీడీపీఓ సబిత మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా నెలరోజుల పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. లబ్ధిదారులంతా పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. పిల్లల పోషణలో పురుషులను కూడా భాగస్వామ్యం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. కార్యక్రమం చివరలో అన్నప్రాసన మరియు పోషణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అర్బన్ సీడీపీఓ సబిత, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డాక్టర్ సనా, మెడికల్ ఆఫీసర్, ఐసిడీఎస్ సూపర్వైజర్ బి. విజయ, బీసీ సతీష్, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా, ఏఎన్ఎమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా నందు 27 మంది యువతకు ఉపాధి లభ్యం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రీజనల్ టాస్క్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-19:** టాస్క్ సెంటర్ నందు నేడు ఏర్పాటు చేసిన జాబ్ మేళా నందు 27 మంది యువతకు ఉపాధి లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి ఎంపీడీవో ఆవరణలో ఉన్న రీజనల్ టాస్క్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు. టాస్క్ సెంటర్లో జరుగుతున్న ఇంటర్వ్యూల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టెలీ పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ నందు కస్టమర్ సర్వీస్ అసోసియేషన్ కంటెంట్ మోడల్ అండ్ లిస్ట్ పోస్టుల భర్తీ చేసేందుకు జాబ్ మేళా నిర్వహించామని అన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 117 మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు,టాస్క్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం నాయకుని జన్మదిన వేడుకలు

**యువతకోసం ఆలోచించే వ్యక్తి నర్ర మధుకర్ రెడ్డి**

**ఇల్లందకుంట,సెప్టెంబర్19( ప్రజాజ్యోతి):**




ఇల్లందకుంట మండలం భోగంపాడ్ కి చెందిన బీజేవైఎం నాయకుడు నర్ర మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ..నర్ర మధుకర్ రెడ్డి చదువుకునే రోజుల్లోనే విద్యార్థి సమస్యలపై ఉద్యమించిన వ్యక్తి అని, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి అక్కడే మంచి ఉద్యోగం వచ్చినప్పటికీ మాతృ దేశం మీద ఉన్న మమకారంతో ఇక్కడ ఉన్న యువతకు ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో స్వదేశం వచ్చి ఇక్కడున్న యువకులకు అనేక రకాలుగా చదువుల కోసం, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు ఇప్పించుకుంటూ ఎంతో మంది యువకులకు అండగా నిలబడ్డాడని కొనియాడారు. రాబోయే రోజుల్లో మధుకర్ రెడ్డి మరింత ప్రజా సేవ చేయడం కోసం అతనికి భగవంతుడు అండగా వుండి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని అతని మిత్రులు భగవంతుణ్ణి కోరుకున్నారు. ఈ వేడుకలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఇల్లందకుంట మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి, పల్లెర్ల శ్రీకాంత్, బొమ్మిదేని అజయ్,గోలి గణేష్,కొత్తకొండ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పోక్సో యాక్ట్ పట్ల సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-19:** పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోక్సో యాక్ట్ , జువెనల్ జస్టిస్ యాక్ట్ పై పోలీస్,సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ బాలికలపై లైంగిక దాడుల చేసే క్రూరులను అత్యంత కఠినంగా శిక్షిస్తూ వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పోక్సో యాక్ట్ ప్రవేశ పెట్టిందని అన్నారు. పోక్సో యాక్ట్ బాధితులకు బాసటగా పనిచేయాలని కోరారు. బాలికలు భయంతో లైంగిక దాడుల జరిగినప్పటికీ తల్లిదండ్రులకు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉంటారని, వారిలో ధైర్యం కల్పించి నిందితులకు శిక్ష పడేలా అధికార యంత్రాంగం పని చేయాలని అన్నారు. బాధితులకు మనోధైర్యం కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాదక ద్రవ్యాల వినియోగ నష్టాల పై ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన ఆటో వాహనాన్ని (కలెక్టరేట్ ప్రాంగణంలో) జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. కరుణాకర్,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఏ.సి.పి. కృష్ణ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు పై కాంగ్రెస్ సంబరాలు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ తారుపల్లి గ్రామాల మధ్యలో గల నక్కల వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి కోటి 50 లక్షలు నుండి కూనారం వరకు వీటి రోడ్డు నిర్మాణానికి 10 కోట్లు నిధులు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజున తారుపల్లి పెద్దరాతపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో రైల్వే కార్మికుల ఆందోళన



**జమ్మికుంట, సెప్టెంబర్19( ప్రజాజ్యోతి ):** దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని ఆందోళన నిర్వహించారు.. మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ చైర్మన్ ఉప్పుల రాజయ్య మాట్లాడుతూ రైల్వేలో కనీస వేతనాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే 8వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2026 జనవరి నుండి వేతన పే కమిషన్ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బి. శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ బీసముండయ్య, రమేష్ యూత్ కన్వీనర్ పి. కుమారస్వామి కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఆలయఫౌండేషన్ ఆధ్వర్యంలో జైపూర్ ఫుట్ అందజేత

**జమ్మికుంట, సెప్టెంబర్19( ప్రజాజ్యోతి):**



హైదరాబాద్ ఈ సి ఐ ల్ కు చెందిన దీటి లక్ష్మి అనే గృహిణి కి ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జైపూర్ ఫుట్ అందజేశారు. ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ మాట్లాడుతూ...దీటి లక్ష్మి అనే గృహిణి కి ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ ని సంప్రదించగా ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆమెకు భగవాన్ మహావీర్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆమెకు జైపూర్ ఫుట్ ను అందించడం జరిగిందని తెలిపారు..

# వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ

### షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం రవీందర్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19

సుల్తానాబాద్ మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని షెడ్యూల్ కులాల జిల్లా అభివృద్ధి అధికారి ఏం రవీందర్ శుక్రవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సహాయ సంక్షేమ అధికారి శ్రీ ఎల్ వెంకటస్వామి వసతి గృహం సంక్షేమ అధికారి అంజయ్య తదితరులు ఉన్నారు

# ఈనెల 22 నుండి ఓపెన్ ఎస్సెస్సీ ఇంటర్ పరీక్షలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలో ఈనెల 22వ తేదీ నుండి 28 వరకు జరిగే ఓపెన్ ఎస్సెస్సీ,ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ తన చాంబర్ నుండి విద్యా శాఖ సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ బండారుపల్లిలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,10వ తరగతికి సంబంధించి సెంటర్ లో 60 మంది విద్యారులు,ఇంటర్ కు సంబంధించి సెంటర్ లో 106మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

# ఖిలా వరంగల్ మండలం నూతన తహసిల్దార్ గా మహమ్మద్ ఇక్బాల్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం నూతన తహసీల్దార్ గా మహమ్మద్ ఇక్బాల్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం బదిలీ ఉత్తర్వులు వెలువరించారు. ఇక్బాల్ ప్రస్తుతం వరంగల్ మండల తహసిల్దార్గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా గతంలో ఖిలా వరంగల్ మండల తహసిల్దార్ గా పనిచేసిన బండి నాగేశ్వరరావుపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అనంతరం ఖిలా వరంగల్ ఇంచార్జి తహశీల్దార్ గా ఉన్న శ్రీకాంత్ వచ్చారు. ప్రస్తుతం బదిలీ లో భాగంగా వారు వరంగల్ మండలం తహశీల్దార్ గా బదిలీ అయ్యారు. కాగా ఇక్బాల్ బదిలీ సందర్భంగా సహచర సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిలా వరంగల్ మండల పరిధిలోనూ ఆయన ఎంతో సమర్థవంతంగా ప్రజా సేవలు అందిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెడికల్ షాప్ యజమానుల మాయజాలం.. అధికారుల పర్యవేక్షణ కొరవడి..

### - డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మెడిసిన్ అమ్మకాలు నో రూల్స్.. ఓన్లీ సేల్స్..!

### - మందుల షాపుల్లో కానరాని ఫార్మసిస్టులు..?.

### - ఔషధ నియంత్రణ అధికారులకు ముడుపులు అందినట్టేనా.





**పర్వతగిరి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** మీకు కడుపునొప్పి వస్తోందా... తల తిరిగి పోతుందా... నిద్రపట్టడం లేదా.. మందులు తెచ్చుకునేదెలా అని ఆందోళన చెందుతున్నారా..? అందుకు మీరేం హైరానా పడాల్సిన పనిలేదు మీకు ఏ మందులు కావాలంటే మందులు ఇట్టే మెడికల్ దుకాణంలో దొరుకుతాయి. డాక్టర్ రిసిప్ట్, లేకపోయినా సరే మీకు అవసరమైన మందులను ఇచ్చేస్తున్నారు. పైగా మీకున్న సమస్యను మెడికల్ దుకాణం సిబ్బందికి చెబితే చాలు ఏ మందులు వేసుకోవాలో రోజుకు ఎన్ని వేసుకోవాలో కూడా వారే చెప్పేస్తారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల వ్యాప్తంగా కొన్ని మెడికల్ దుకాణాలలో యథేచ్ఛగా సాగుతోంది దందా..ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం ఈ నేపథ్యంలో మెడికల్ షాపు వైద్యం ఎంత వరకు నయమో ఓసారిగమనిద్దాం... నిజానికి ఏ మందులకైనా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఇస్తేనే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులను ఇవ్వాలి. ఈ నిబంధనను కోన్ని మెడికల్ షాపు నిర్వాహకులు పాటిస్తున్న దాఖలాలు లేవు. రోగి కానీ, అతని తాలూకా వ్యక్తిగాని వచ్చి ఫలానా మందులు కావాలంటే రిసిప్ట్ లేకున్నా ఇచ్చేస్తున్నారు. ముఖ్యంగా కార్డియాలజీ, సైకియాట్రి, న్యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, అబార్షన్, డయాబెటిక్, బీపీలకు సంబందించి రోగ తీవ్రత, వయసును బట్టి డాక్టర్లు డోసులను నిర్ణయిస్తారు. రిసిప్ట్ పై డాక్టర్ ఎన్ని మందులు రాశారో ఆ మేరకే ఇవ్వాలి. ఆ తర్వాత రోగి మరోసారి వచ్చి వాటిని కావాలని అడిగితే ఇవ్వకూడదు. కాలపరిమితి దాటిన మందులు, నకిలీ మందుల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయని మండలంలో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే రోగి అడిగిన మందు లేకపోతే దానికి బదులుగా జనరిక్ మందులు లేదా మరో కంపెనీకి చెందిన మందులను నిర్వాహకులు అంటగడుతున్నారు. కానీ ఎలాంటి అవగాహన లేనివారు మందుల షాపులు నిర్లక్ష్యం నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి.ఇకనైనా అధికారులు దృష్టి సారించి తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందిఅని ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు. అలాగే మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా కోందరు ఆర్ఎంపీ డాక్టర్లు వారే మెడికల్ షాపులు నిర్వహిస్తూ ఏమీ తెలియని అమాయకుల నుండి కాసులు గుంజుతు మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారాలు హ్యాపీగా కొనసాగుతూనే ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.మండల వ్యాప్తంగా ఇరవై కి పైగా మెడికల్ షాపులు ఉండగా సగానికి పైగా

అనాధికారికంగా వేరే వారి బీఫార్మసీ సర్టిఫికెట్ లను వాడుకుంటూ వారికి నెల నెల అద్దె రూపంలో డబ్బులు చెల్లిస్తూ ఎలాంటి అవగాహన లేని వారితో మందుల దుకాణాలను నడిపిస్తున్నారని,జనరిక్ మందులను కూడా యంఆర్పి రేట్లకు అమ్ముతూ అధిక లాభాలు పొందుతున్నారనికొందరు అధికారుల తనిఖీలను తప్పించుకోవడానికి యజమానులతో కుమ్మకై, అవకతవకలకు పాల్పడుతున్నారనేది ప్రధాన ఆరోపణ...కాగా వీటిలో చాలా వరకు కనీస పారదర్శకత లేకుండానే మెడికల్ షాపు లు నడుస్తున్నట్లు తెలుస్తోంది... నిబంధనల ప్రకారం ప్రతి మందుల షాపులో ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మందుల విక్రయాలు జరగాల్సి ఉన్నప్పటికీ.. ఈ నిబంధన పర్వతగిరి మండల వ్యాప్తంగా కోన్ని మెడికల్ షాపులలో అమలు కావడం లేదు. అమ్మకపు బిల్లులు ఇవ్వకపోవడం, ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు పదార్థాలు, ఇంజెక్షన్లు గ్లుకోజ్ బాటిల్లు విక్రయించడం సరైన రికార్డుల నిర్వహణ లేకపోవడం, కంప్యూటర్లు వాడకపోవడం తీసుకున్న మందులకు బిల్లులు ఇవ్వకపోవడం వంటివి సర్వసాధారణంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారులు మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఫార్మసిస్టులు లేకుండా ఆర్ఎంపీలు నడిపించే మందుల షాపులను సీజ్ చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

